ఎలిపేటి కౌంతేయుడు

# గుడ్డిప్రేమ

రమాపతి గురించి విన్నానుగా అతన్ని ఇదివరకుచూచినట్లుగు ర్తులేదు. తొలి ారి కలుసు కున్నప్పుడు మాట పెగలకపోతే.

"నేనురా... నీ మేనమామని" అన్నాడ చిన్నినవ్వుతో- అతని మధ్యపా డితోవున్న జుత్తు, అనవ్వు, ఆమీసాలూ, ఆ ఆ ానుబాహు విగ్రహం, అసలు అతనే నామన ను దోచు కున్నాడు. వీపు తట్టుతూ-

"చెప్పు చూదాం? వీశెడు ఇను ు బరువా. వీశెడు దూది బరువా?"

దానికి జవాబు నాకిదివరకే తె సు కాబట్టి తొణక్కుండా కరెక్టుగా చెప్పగానే.

"వీడు పదేళ్ళవాడుకాదు బావా! విగ్రహం పుష్టిగానూ వుంది. బుద్ధికూడా పల బారింది" అన్నాడు.

పదేళ్ళవయసులో పల్లెటూరునిం పట్నంలో పడ్డానేమో కొద్దిరోజులు అం వింతగా వుండేది... ఒకనాడు రమాపతి.

"నువ్వెందుకు యిక్కడికొచ్చే తెలుసా?"

"చదువుకోడానికి"

"భేష్!" అంటూండగా మా అ య్య

"అలాగే మీరూ భేష్ అనండి- ాడు బట్టలు వుతకడం మానేస్తాడు!" అంటూ నూతిదగ్గర బండెడు బట్టలు వేసింది.

ఇంకోసారి డాక్టరు రమాపతి మామయ్య మందిస్తూ "అసలు రొంపకు ందులేదురా. మిరియాల కషాయం బెస్టు. మీ త్తయ్యచేత చేయించగలవా?"

పెదవి విరిచాను.

"సరే చేపల్లో నీకిష్టమైన చేప ే ప చెప్పు"

"రొయ్యలు"

"మీ అత్తయ్య కన్నవారిం కి వెళ్ళనీ- నావంటకీ, మీ అత్తయ్య వండిన ంటకీ తేడా చూస్తావు. ఈ ఆశే నీకు మ దు. రొంప పోతుంది. పో" అన్నాడు.

వర్షాకాలం వచ్చినా అత్తయ్య న్నవారింటికి వెళ్ళలేదు. ఈ మూడు నెలల్లో బ రు చేయడం నేర్చుకున్నానుగానీ అప్పుడప్పుడ కొసరు అడగటం మరచిపోతున్నాను. అత్త య్య కొసరు అడిగి తీసుకురాటానికి బజారుకు ంగి పంపేది.

వీధి అరుగుమీద రోగులకో ం కాసుకు కూర్చున్న డాక్టరు "మళ్ళీ జారుకేనా?" అన్నాడు.

"కొస ు తేవటం మరచిపోయాను"

"మీ అత్తకి గుడ్డిగా బతకడం తెలీదు- గుడ్డిగా ప్రేమించడం తెలీదు."

పెళ్ళా ూడా రోగులు రాలేదన్న దిగులుతో వెంట అ టిపెట్టుకుండేదేమో?

"కళ్ళు డి యింత బతుకు బతికేస్తున్నాను. గుడ్డిదైతే ఇంటి ఎదర కుళ్లు కాలువలో తోసే ద్దురు" ంది.

డాక్ట మామయ్య నాలిక కరుచుకున్నాడు. ఆ రోజు ్ బాగా గుర్తుకున్నాది- ఒకనాటి రాత్రి వ ్షం! మేం వున్నది విశాఖపట్నంలో, వూరి కా వలన్నీ వురకలు వేస్తూ చేరుకునేవుప్పు టేరు వ లోనున్న వెలమపేట, వర్షం వస్తే అటుపు ్ఫుటేరు దాడిచేస్తూంది. ఇటుకాలువలూ పొంగి ంటినే కుళ్ళుకాలువగా మారుస్తాయి. ఆనాటి ాత్రి ేను తపేలా పట్టుకున్నాను. డాక్టరు ్లీ పట్టుకున్నాడు. ఇంట్లోపలికి పొర్లి వచ్చే కు ్ర నీటిని తోడిపోస్తున్నాం. ఇంత మేం చేస్తున్నా అత్తయ్య తలకు తెల్లగుడ్డ కట్టుకుని నులక ంచంమీద మూలుగుతోంది. ఆవిడకు భుక్తాయాసం వలన వచ్చిన తలనొప్పిని తగ్గించడానికి, మాకు పని సులువుగా అయిపోవాలనో ర మాపతి "అను గట్టిగా అను" అన్నాడు

" ్ ఓ వి ఇ... లవ్..."

అత న్న అనుసరిస్తూ ఎల్.ఓ.వి.యి.-'లవ్' తొలిపా ం వచ్చాక, మలిపాఠం "లవ్ ఈజ్ బ్లైండ్" అని నేర్పాడు.

మా కేకలతో మా పని చురుకుగా సాగిపో తోంది, అత్తయ్య వురిమితే ఆకాశమే వురిమిందనుకున్నాను. రమాపతి పులి అరుపును, పిట్టల కిలకిలగా మార్చి నా చెవిలో గొణిగాడు.

"షి లవ్స్ గోల్డ్" అని.

"నాకీ ప్రేమ కలహాలు అప్పుడు అర్థం కాలేదు. అప్పటికి నాకు అర్థం అయింది- అత్తయ్య దగ్గర మామయ్య జడుస్తాడని. మా అత్తయ్య చలికాలం వచ్చి పీడించేవరకూ కన్నవారింటికి కదలలేదు.

"పండగ పోయాక వచ్చేయ్" అన్నాడు.

"ఏం! మీ కిక్కడ కలరా కేసులుంటాయా?" అంది.

ఆవిడ వెళ్లేక యాక్టరు డైలాగు చెప్పినటు "అన్ని వేలు కట్నంకాదని మీ అత్తయ్యను ఎందుకు పెళ్లాడానుకున్నావ్. నేను రమాపతిని. 'రమ' పేరు వున్నదాన్నే కట్టుకుంటానని భీష్మించాను. దొరికింది మీ అత్తయ్య, ఉండనీ, కన్నవారింట్లో ఆర్నెల్లువుండనీ. మనం పంపించిన డబ్బుతో యీ ఆర్నెల్లూ ఆ ఇల్లంతా బుక్కెడు గంజి తాగుతారు"

మామయ్య డాక్టరు డిగ్రీ లేకుండానే డాక్టరు బోర్డు తగిలించుకున్నాడుగానీ, యాక్టరుగా వుంటే సంపాదించి వుండేవాడు. మా పల్లెటూర్లో ముందుకొట్టినా, సేజి యెక్కి- ఒక్క దుశ్శబ్దం లేకుండాపద్యంపాడిన నటుడే జ్ఞాపకం వస్తుండేవాడు. వాడికీ, మా మామయ్యకీ భేదం కనిపించేది కాదు. అత్తయ్య వెళ్ళిపోయి అర రోజులైనా పొయ్యిలో పుల్లలు వెలిగించటం నేర్పాడు కానీ రొయ్యలు మాత్రం ఇంకా వండ లేదు. ఒకసారి నోరు జారేసుకున్నానుకూడా.

"మామూలు రొయ్యలు వండటం నాకు చేత కాదు. గాజు రొయ్యలు బజారులో ఇంకా పడ లేదురా" అన్నాడు.

"రోజూ చూసివద్దునా?"

"డాక్టర్లు పళ్ళూ, గుడ్లూ, చేపలు, మాంసం కొనకూడదు."

"ఏం?" అన్నాను.

"రోగులు భక్తితో అవి పంపిస్తారు. మనం స్వీకరించాలి" అన్నాడు.

చీకటిపడినా యింటికి రాబుద్ధి పుట్టలేదు. ఇంటికి వెళ్తే మామయ్య యేమంటాడో? ఒ ్ళ సగం చచ్చి విధిలేక ఇంట్లో కాలు పెట్టేను. మా మ మయ్య మందులిస్తు న్నాడు. అత్తయ్య తలకు గుడ్డక ్టుకుని మంచమెక్కింది.



"ఎన్నాళ్ళబట్టి యీతతంగం జరుగుతోందో గానీ, యీవాడు నాకంట పడిపోయింది. అప్పటికి అన్నం వండటం నేర్చుకునాను. నా హైస్కూలు పెద్ద దూరం కాదు కాబట్టి మధ్యాహ్నం భోజనానికి వచ్చేవాడిని. ఒకనాడు భోంచేసి వెళ్ళగానే యెవడో వచ్చాడు. స్కూలుకు శలవన్నారు. ఇంట్లో పుస్తకాలుపడేసి పక్కాడితో ఆడుకోటానికి పోదామని యిటికివస్తే వీధి అరుగుమీద ఒక కుర్రాడు కూర్చొని వున్నాడు. నావయసువాడేగానీ అడుక్కునే కుర్రాడనుకున్నాను. మాసినవీ, చిరిగిన బట్టలు వేసుకున్నాడు. లోపలికి వెళ్ళబోతుంటే నన్నాపబోయేడు. వాడ్ని తోసుకుని లోపలి వెళ్ళిపోయాను.

మారవణమ్మ పురప్ రమ అత్తయ్య యే నులక మంచంమీద తలనొప్పని కళ్ళకుగంతలు కట్టి పడుకునేదో ఆ మంచంమీదే ఒక ఆడ మనిషి కూర్చొంది. ఆమెను కౌగిట్లో పెట్టుకుని రమాపతి రామయ్య కూర్చున్నాడు. చప్పున లేచిపోయి.

"అప్పుడే వచ్చేపేవేమిరా?" అన్నాడు.

"శలవు" అంటూనే ఆమెవేపు చూసాను. పమిట జారినా సద్దుకోలేదు. డాక్టరు రమాపతి ఆమె పమిట సద్దుతూ.

"నీజబ్బు నయమైపోతుంది. మరేం ఫర్వాలేద"న్నాడు.

ఏమిటో రోగం అనుకుని నిదానించి చూస్తే మంచం దిగడానికి కామోసు ఆమె తడుముకుంటోంది. రెండు కళ్ళూ లేవు. ఆ కుర్రాడు లోనికివచ్చి ఆమెను తీసుకుపోయాడు.

ఆరాత్రి రొయ్యలకూర. మూడొంతుల కూర నాకేవేశాడు. చివర్లో మరికాస్త కూర వేస్తూ.

"ఈవేళ నివ్వు చూశావే!"

"గుడ్డిమనిషా" అన్నాను.

"మనిషి గుడ్డిదిగాని— మనసు గుడ్డిదికాదు- మంచి మనిషి"

"అత్తయ్యకన్నా మంచిదా?"

"అవును. ఈమంచి మనిషి విమనంకష్టపెడితే మనంనరకానికిపోతాం. మీ అత్తయ్య వస్తుంది."

"ఎప్పుడు?"

"నివ్వు యివాళ చూసింది చెప్పనంటే రేపే రత్మని వుత్తరం రాస్తాను"

"చెప్పను-చెప్పను" అనేసాను.

"మీ అత్తయ్య ఇక్కడ ఎంతకాలం లేక పోతే నీకూ మంచిదే. నాకే యిబ్బందిగాని." చేతులు కడుక్కుని నా ముఖంలో చూపుడు వేలు ఆడిస్తూ "ఎప్పుడైనా పొరపాటున చెప్పావో నీపని గోవిందా!" అన్నాడు.

"చెప్పను నీమీదఒట్టు. చెప్పను మామయ్యా" అనేసాను.

ఎన్నాళ్ళు అత్తయ్య రాకపోయినా నాకూ మంచిదే. మగాడైనా మామయ్య బాగా వండుతాడు. అత్తయ్య రెండే గరిటెల నూనె వేసిన కూరకి మామయ్య ఆరు గరిటెలు వేసాడు. కంపుకు అత్తయ్య వాసిపోసినట్లు వేడి. రోజూ కంపు లేనిది ముద్ద దిగనట్లు మార్చేసాడు మామయ్య. నాకు కొద్దోగొప్పో ఒంటతెలిసింది ఒళ్లు పెరిగింది. రోజు కు రోజు నాలో నాకే నూతనంగా కనిపిస్తున్నాను.

అలాంటప్పుడు కబురూ కాకరకాయలేకుండా యిద్దరి కళ్ళలో కారం కొట్టడానికి వచ్చినట్టు అత్తియ్య వచ్చేసింది. వచ్చిన క్షణంనించీ ఇంట్లో ధుమధుములూ, కూరలో కారం హెచ్చు. చారులో ఉప్పులేదు యిద్దరం బాగా పెరిగి పోయామని ఆవిడ సగం చచ్చిపోయింది. కళ్ళు కుట్టిందేమో? పదిసార్లు బజారుకి తిప్పి గోనె పీచు బేరాలు ఆడించేది. ఆ దరిద్రం అమ్మ తిట్లు ఆవిడవిడిగాఫుగా కనీసం వినసైనా వినదుగా.

నుయ్యిదగ్గర ఆవిడ నీరు తోడుతూ వుంటే ఆవిడ లంగా వుతుకుతున్న నన్ను అపి, ఒక జామకాయ యిచ్చింది.

"తిను."

"తరువాత తింటాను."

"తియ్యగా వుంది తిను." అని నా నోటి దగ్గరగా పెట్టింది.

తింటుంటే,

"నిజం చెప్తావా?"

మౌనంగా చూసాను.

"మీ మామయ్యకు జడిసి అబద్ధం చెప్తావేమో అని అలా అన్నాను. నీకు వచ్చిన భయం యేమీలేదు- నిజంచెప్తే నివ్వు ఇక్కడే డాక్టరు చదువు అయ్యేవరకూ వుంటావు." అంది. నేను విషయం అడక్కుండానే యీ ఆశకు నేను లొంగిపోయేనను కుండేమో.

"నేను లేనప్పుడు ఎవరెవరు వచ్చేవారు?"

"రోగులు"

"రోగుల్లో ఆడ వాళ్ళెవరూ రాలేదా?"

"మగా ఆడా అంతా మందుకువచ్చే వారు."

"అంత మందులిస్తే మా నాన్నని ఛార్జీ డబ్బు లిమ్మనకుండానే మరీ నేనెందుకు వస్తాను?"

"వచ్చేవారు" అని ముఖావంగా తేల్చేసాను.

"అందుకనే వచ్చింది కర్చుబెట్టి బాగా కక్కాబువ్వా చేసాడు బలిసిపోయి యేం చెయ్యలేదుకదా మీ మామయ్య."

"ఏం లేదు"

"ఎక్కడి చుట్టానివి నివ్వు? గతిలేదని బతిమాలితే నివ్వు నాకే ఎసర్లుపెడుతున్నావు. మూటు మీ నాన్నకి వుత్తరం రాస్తాను. నీ కొడుకుని నివ్వు తీసుకుపో" అని రాస్తాను.

జామకాయ గబగబ నమిలేసి లంగా వుతుకుతూ "నీరు పోయ్ అత్తా" అన్నాను.

"ఆ లంగా పక్కకు పెట్టు. ఈ వేళనుంచీ నీ చేత బట్టలుతికించను. బజారుకు పంపించను. ఇల్లు కడిపించను. హరికేన్ లైటు నేనేతుడుచుకుంటాను. నీ పని స్కూలు- చదువు అంతే! నువ్వు నిజం చెప్తేనే ఇవన్నీ."

ఆశ పుట్టింది కానీ భయంతో సంశయిస్తుంటే.

"ఎవరో వచ్చారు కదూ! నా మంచం మీదే పడుక్కున్నారు కదూ!"

"ఎవరూ పడుకో లేదు" అనేసాను చప్పున.



**పాపం ఆడకూతురు**

సినిమాలో తెరమీద జయమాలిని అర్ధ నగ్నంగా 'కాబరే' చేస్తోంది. ఓ బామ్మ గారు హడావుడిగా లేచి అందరి కాళ్ళు తొక్కుతూ గేటుకేసి నడుస్తోంది.

"ఎక్కడి కా పరుగు బామ్మ గారూ! కటువుగా అడిగిందో యువతి నెప్పిపుట్టిన కాల్ని తడుముకుంటూ.

"చూడమ్మాయ్! పాపం ఆ ఆడకూతురికి కట్టుకోడనికి బట్టల్లేవుగావల్ను- ఈ మగాళ్ళంతా ఎలా తినేసేలా చూస్తున్నారో- అందుకే నా పాత చీర వట్రావడానికెడుతున్నాను." అంది.

ఆ యువతికి నోటమాటరాలేదు.

—రేవతీ రామకృష్ణ (హైదరాబాద్)

"కూర్చుందా?"

అవుననట్లు తలూపేసాను చప్పున.

"సరే వెళిపో, నేను వుతుక్కుంటానులే" అని పంపించేసింది. చీకటి పడినా యింటికి రాబుద్ధి పుట్టలేదు. ఇంటికి వెళ్తే మామయ్య యేమంటాడో? ఒళ్లు సగం చచ్చి విధిలేక ఇంట్లో కాలు పెట్టేను. మామయ్య మందులిస్తున్నాడు. అత్తయ్య తలకు గుడ్డ కట్టుకుని మంచ మెక్కింది.

కంఠస్థం చెయ్యించాడేమో యింకా 'షిలప్స్ గోల్డు' అని మామయ్య అన్న మాటలు జ్ఞప్తికి వున్నాయ్.

అగ్ని పర్వతాలు పేలలేదు. కనీసం ఆకాశంలోనైనా అలజడి లేదు. అన్ని గంటలు కొట్టుకున్న నా గుండె గడగడలతో చిమ్మిన కన్నీళ్ళు యింట్లో పరిస్థితి చూశాక యింకిపోయాయి. ఒకరోజు- రెండు రోజులు. నాకు చదువు తప్పించి యింకోపని లేదు. మామయ్య కోపగించుకోలేదు. అత్తయ్య ఆప్యాయత కుమ్మరిస్తోంది. మూడోరోజున నా కళ్ళనునేనే నమ్మలేకపోయాను. స్కూలు నించి రాగానే అత్తయ్య మెడలో నెక్లెస్ గోల్డెన్ నెక్లెస్. బంగారం ఆమెకు యెంత హుందా నిచ్చింది? ఎంత హోదాని పెంచింది? మెరుగుపెట్టుకున్న నగ ఆమె అందానికే మెరుగులుదిద్దింది.

అత్తయ్య మామయ్యా చిలకా గోరింకల్లా వుండి తీరుబడి లేకపోవటం వల్ల కామోసు నా





## అమాయకుడు

చిలక జోస్యం చెప్పించుకో గాని కొచ్చాడు సుబ్బారావు. ఓ అట్ట ముక్క తీసింది చిలక.

"చూడు సుబ్బారావ్! ఇది ముక్క ప్రశ్న - లెక్క లేసి గుణించి చెప్పాలి. ఓ రూపాయవుతుంది మరి. చెప్పనా" అన్నాడు చిలకజోస్యం మనిషి, సుబ్బారావు అమాయకపు మొహాన్ని చూసి.

"సరే! చెప్పండి" అన్నాడు సుబ్బారావు.

"నువ్వు అమాయకుడివి. లోకం నిన్ను మోసం చేస్తుంది. జాగ్రత్తగా ఉండాలి." హెచ్చరించాడు చిలకజోస్యం మనిషి.

సుబ్బారావు జేబులో మడత పెట్టిన రూపాయినోటిచ్చేసి వెళ్ళిపోయాడు.

సుబ్బారావు అమాయకత్వానికి నవ్వుకుంటూ ఆ రూపాయి నోటు విప్పిన చిలక జ్యోస్యం మనిషి తెల్లమొఖం వేశాడు అది చెల్లని ది.

—రేవతి రామకృష్ణ (హైదరాబాద్)

పాత తుప్పాటేలన్నీ నాకే మళ్ళీ అంటగ్టేసారు. మూడు రోజుల ముచ్చట తీరిపోయింది. ఏది చెప్పా, ఏం చూసినా మనసులో యిమడ్చుకో లేని వేను ఒకనాడు.

"అత్తా! అత్తా!— యిలాంటి నెక్ లేసేనేను మా ఫ్రెండ్ ఇంట్లో వాళ్ళ అక్క మెడలో చూశాను" అన్నాను.

"ఇలాంటి దెక్కడుంటుంది? ఇది స్పెషల్ నెక్ లెస్"

"ఇలాగే పొడులూ ... ఇదే పెండలు" అన్నాను.

"ఏ సినీమాలో... మెడలో చూసి వుంటావు దో?" అంది.

"అది, గిల్టు నెక్లెస్ అట! బంగారంకాదట"

"ఇంత బరువుంది. ఇది బంగారమే. వెళ్ళు వెళ్ళు లైటు తుడు" అని పంపేసింది

మరుసటిరోజు వుదయమే "ఆ గిల్టు నెక్లేస్ ఒక్కసారి అడిగి తెస్తావా?...అంది

"అడిగి చూస్తాను" అన్నాను.

"మా అత్తయ్య అలాంటిది కొనుక్కుంటా దట. ఒక్కసారి మోడలు చూడనిస్తావా అని బ్రతిమాలి తీసుకురాబాబూ" అంది.

ఆవేళ సాయంత్రం నేనూ నా ఫ్రెండూ ఇద్దరం వెళ్ళాం.

అదిచూస్తూ "ఎంతయింది బాబూ?" అంది

"ఇరవై రూపాయలు. మది యిలాంటిదే కదా! పాతదేనా?" అన్నాడు.

"నాదా గిలుటికాదే—బంగారం"

"అదీ గిల్టుదే—చూడండి వెనక కంపెనీపేరు వుంటుంది అంటూ రెండూ వాడే చూసి "యిదిగో! ఒకేకంపెనీ. ఇదీ గిల్టుదే, మిమ్మెవరో మోసంచేసారు." అంటూ తనది తీసుకుని పోయేడు, నేనూ వాడితో వెళ్ళిపోయాను. చీకటి పడ్డాక ఇంటికి వెళ్ళేసరికి యింట్లో మనిషి పోయినట్లు అత్తయ్య ఏడుస్తోంది. మామయ్య బ్రతిమాలి అలసిపోతేసింది. నిజంగా ఆ వేళ ఆకాశం బద్దలైనట్టు వాన కురిసింది. మా అత్తయ్య కళ్ళలో నీరూ పారింది! వాళ్ళలోవాళ్ళే తిట్టు కుంటున్నారు. మధ్యను నాపేరు ఆ తిట్లలో వస్తోంది. అది రెండో ప్రపంచయుద్ధ కాలం. బాంబులు విశాఖపట్నంలో త్వరలో పడబో తున్నట్లు నాందీ ప్రస్తావనగా యీరాత్రి బాంబులు వర్షించాయి. నాపైన!

నాలుగు రోజుల్లో మానాన్న ముఖం స్కూలు నించి రాగానే కనిపించింది. అప్పటికప్పుడే నా తిరుగు ప్రయాణం కట్టేసారు. మానాన్న అంతా విన్నాడు జవాబు చెప్పలేదు. ఇంటికి వచ్చాక మాఅమ్మ యింకెక్కడి చదువుకు పెట్టామని విచారిస్తుంటే

"అక్కడుంటే వీడికి ఆ బుద్ధులే అబ్బేవి. మనం అదృష్టవంతులం కాబట్టి మనబాబు మనకు దక్కాడు" అన్నాడు.

నేను అప్పటికే యెదిగిపోయేను. సైకిలు మీద రోజూ మావూరికి పదిమైళ్ళ దూరంలో వున్న హైస్కూలుకి ఉదయంవెళ్ళి సాయంత్రం వచ్చేవాడిని

రోజూ రమాపతి మామయ్య విగ్రహం, ఆనటన అన్నీ గుర్తుకువచ్చేవి. అంచేత అతని గురించి తెలుసుకుంటూ వుండాలన్న ధ్యాస నాలో పోలేదు మాయింటికి అందిన సమాచారం బట్టి యెన్నెన్నో చెడువిషయాలు తెలిసినా ఒక్క విషయం విని బాధపడాను.

"అత్తయ్య ఇంట్లో నూతిలోనే పడి ఆత్మ హత్య చేసుకుందట"

దూరం చుట్టమైన మాఅమ్మ స్వంత తమ్ముడే పొరపాటు చేసినట్లు తిట్టింది. అమెలా మాచుట్టా లెందరో రమాపతి మామయ్యను తిట్టడం విన్నాను. ఇంకో నోటితో యిదికూడా విన్నాను.

"రవణమ్మ ఉత్తమురాలు! వాడేదీన్ని నూతిలో తోసేసి అదే పడిపోయిందని పుట్టగించేడు."

"అదే పడిపోయివుంటే — ఇంకో అంతో చదువుకున్నదికదా—నాలుగుముక్కలు రాసైనా చచ్చేది"

ఏది ఏమైనా నేను స్కూలుఫైనలు పేసయి విశాఖపట్నంలో వుద్యోగానికి వచ్చేవరకూ రమాపతి మామయ్యను కలుసుకో లేకపోయాను. మావూరినించి కదిలేటప్పుడు అమ్మా, నాన్నా యిద్దరూ చెప్పేరు. మరీ మరీ చెప్పేరు. రమాపతి గుమ్మంలో కాలుమాత్రం పెట్టకు

"ఏం?"

"వాడు దొంగ. ఖూనీకోరు, పూర్తిగాపాడై పోయేడు."

ఇలా మా అమ్మా, నాన్నేకాదు మా చుట్టాలు చాలామంది అన్నారు. ఉద్యోగంలో చేరినవారం రోజుల్లో ఒక మిత్రుని ఒక సాయంత్రం విడిచి పెట్టడానికి బస్సుస్టాండుకి వెళ్ళేను. తిరిగి వెలమపేట నించేవస్తున్నాను. నా పాతయిల్లు ఎదురైంది. ఇంకా అదే బోర్డు "డాక్టరు కె. రమాపతి, ఆర్.ఎమ్.పి." వెలమపేట మారలేదు. ఆ యిల్లూ మారలేదు. ఒక్కటేమార్పు. ఇదివరకున్న హరికెన్ లాంతరు బదులు ఎలక్ట్రిక్ దీపాలు వెలుగుతున్నాయి.

రమాపతి మామయ్య యెవరికో మందు అందిస్తున్నాడు. నన్ను పోల్చుకోలేదు.

"నేను మామయ్యా!" అన్నాను.



"ఒరే నివ్వురా? ఇదే రావట హా? రా! కూర్చో" నాకు మాట్లాడ్డానికి అవకాశం యివ్వ కండా అటు ఆపేషెంటు వేపు తిరి, "మావాడికి గాజు రొయ్యలు కూర యిష్టం. ళ్లు చప్పున యెదురూపాయలది తీసుకరా" అని వాడ్ని బయ్యటకు తోసాడు. నావేపు తిరిగి "అల్లుడూ! నన్ను గుర్తుపెట్టుకుని వచ్చావు. చాలా సంతోషం. ఇప్పుడెక్కడ? యేమిటి?"

"ఈ వూళ్ళోనే ఉద్యోగం"

"సంతోషం"

లోపల పిల యేడుపు వినిపించి ది.

ఒక్క నిముషం అంటూ ానికి వెళ్ళి ఉయ్యాల్లో వున్న పిల్లని కామో జోలపాడుతూ వూపుతున్నాడు. తిరిగి వచ్చి

"మాపిల్ల- మా పెంకిముండ. సాయంత్రం పడుక్కుని- రాత్రంతా మేల్కొ వుంటాది."

ఇంతలో రొయ్యలొచ్చాయి. ఇంకా అతని వంటకాల రుచి నేను మరచి లేదు కాబట్టి యీయనే వండితే ఎంతబాగుణ్ను నుకుంటే

"ఎలాతెచ్చావ్ బాబూ? రా! నూతిదగ్గర కొస్తా బాగుచేసేద్దూ?" అన్నాడు.

వాడు లోనికి వెళ్లాడు. ఐదే అబ్బాయి దగ్గరగావచ్చి.

"నాన్నా! నాన్నా! - అమ్మ పిలుస్తోంది అన్నాడు.

"అల్లుడూ- ఇప్పుడే వస్తాండు" అని లోనికి వెళ్ళేడు. లోనించే "అల్లుడూ ఇలారా" అని కేక వినిపించింది. లోపకి వెళ్ళేను. ఆ నులకమంచమే, అదే. అదేదాని మీద ఆవిడ- ఆనాడు నేను మధ్యాన్నం చూ ానే ఆ గుడ్డి మనిషి ఆవిడే.

"అమ్మా! నాన్నా! అంతా బాగున్నారా బాబూ"

"బాగున్నారు."

"ఆయన చుట్టూ అంతా కసితో యీగుమ్మంలో కాలుపెట్టక పోయినా, అభిమానం వున్నవాడివి వచ్చావు. అదే మాకు నువ్విచ్చిన కొండంత గౌరవం' అంది.

నా నోట మాటరాలేదు. ఈ లోగా రమాపతి మామయ్య కుర్చీ తెచ్చి అక్కడవేశాడు. వంట తనే చెయ్యాలిమరి. భోజనాలయ్యేక వెళ్ళిపోతానంటే-

"సరే నీ యిష్టం. మళ్ళీ వస్తావా" అన్నాడు.

"ఇం రాత్రి పంపేస్తున్నారేం? ఈరాత్రికి యిక్కడ పడుకో నాయనా" అంది ఆవిడ.

ఎందుకో నేను కాదన లేకపోయాను. ఇద్దరం రండాలో కూర్చున్నాం. కుళ్ళు కాలువ కంపు నాటికీ పోలేదు. కొన్ని ప్రశ్నలు నాలో దలుతున్నాయ్. ఈ ప్రశ్నలు విజానికి నా క్కడివేశావు. లోకానివి;

"అ య్య నూతిలో ఎందుకు పడిపోయి నట్లు" న్నాను.

"ఇన్నాళ్ళు కాపురం చేసినా నాతోనూ చెప్ప లేదు అ డూ! పడిపోయిన ముందు రోజు అంది గుడ్డిదాన్నయిపోయాను. నా కళ్ళు నివ్వే పొడిచే వంది."

"ఆ డలో చాల ఆశలు, అబద్ధాలతో సృషించి వుంటావు" అన్నాను.

జవాబు రాకపోవడంతో మళ్ళీ అన్నాను.

"ఈ వలలో చిక్కుకున్నావు కదా? ఈవిడ ఒక జమీందారు కూతురనీ ఆవిడ బంగారం కుమ్మరి స్తుందని చెప్పివుంటావు- పాపం నమ్మి వుంటుంది."

"నువ్వే నయం! సూటిగా అడిగేస్తున్నావ్. వెనకాటి ల గొయ్యిలు తవ్వకుండా!" అన్నాడు.

"అ లు యీ అడుక్కున్న గుడ్డి మనిషి నీకెలా పరించింది? మామయ్యా" అన్నాను.

"రోగం కుదుర్చు కోడానికి డబ్బు లేదు. నాలో కొస్త ధర్మగుణం వుందని వింద వచ్చింది. జబ్బు కుదుర్చాను. ఋణం ఎలా తీర్చు కుంటానంది. ఆవిడకు కళ్ళు గుడ్డి కానీ ఒళ్ళు మెరుస్తోంది కదా—దానిమీద మోజ పడానన్నాను. గాబరాపడినా సర్దుకుంది. డాక్టర బాబూ నేనుకడుపుకోసం అడుక్కున్నాను. కానీ కక్కుర్తి పడలేదు. ఒకరు నన్ను ముట్టలేదు నువ్వు ముట్టుకాదనను. కానీ నివ్వు ము తరువాత నన్ను వదిలేసినా—యింకెవ్వ ముట నివ్వనండి' అన్నమాట నిలబెట్టింది అలాటి మనిషి ముఖం చూడొద్దని మీ అ అది మందు పెట్టిందని, ఆవిడ గుడ్డిదని నం చించకుండా బయటకు యీడ్చేసింది. నే ఆరాధిస్తున్న మనిషిని పెంటకుప్పమీదపారే లేను అల్లుడూ" అన్నాడు ఆవేశంతో.

ఇంతలో అబ్బాయి "అమ్మ పిలుస్తోంది" అన్నాడు. ఇద్దరం లోనికి వెళ్ళాం.

రమాపతి మామయ్య ఆమె దగ్గరగా వెళ్లా మంచం మెల్లగా దిగి తడుముకుంటూ అత పాదాలు పట్టుకుని మొక్కి నిద్రపోడా మంచం యెక్కింది. ఇద్దరం తిరిగి వచ్చేసా ఇది ఆమె నిత్య కర్మ- మా అమ్మ మంగ సూత్రానికి మొక్కి పడుక్కునేది. ఈవిడ పాదాలు తాకి పడుక్కుంటోంది.

"లోకం అంతా నన్ను దుయ్యబట్టార అల్లుడూ! ఇలా దుయ్యబట్టాలనే అది నూ గెంతింది. ఈవిడే గుడ్డిది. కాని ఈవిడ గు గుడ్డిదికాదు. ఈ ఒక్క ప్రాణి ఆరాధనే దేవుడంత పవిత్రుడ ననుకొని బతకవి అల్లుడూ" అంటూ రమాపతి మామయ్య నీరు తుడుచుకున్నాడు.

ఈ సంఘటనతో "ప్రేమ గుడ్డి ది కాద కుంటూ వెళ్ళిపోయాను.





సెంటి మెంట్

కోర్టులో పనే సే చలం ఓరోజు కోర్టులో జరిగిన సంఘటన ఆధారంగా కథరాసాడు. పత్రిక్కి పంపుతూ హామీ పత్రం రాయ సాగాడు.

దేవుని ఎదుట ప్రమాణంచేసి అంతా నిజమే చెబుతాను... అబద్ధం అంతే! కలం ఆగిపోయింది, తర్వాత మాటలు రాయడానికి మనసొప్పలేదు 'సెంటి మెంట్స్' వున్న చలానికి.

ఆ తర్వాత మళ్ళీ కథలు రాస్తే ఒట్టు!

—రేవతీ రామకృష్ణ (హైదరాబద్)